క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన సుధీర్‌తో ఎమ్మెల్యే ప్రసన్న

కోవూరు : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో తెలుగుదేశం పార్టీకి భారీ షాక్ తగిలింది. ఇప్పటివరకు టీడీపీలో సీనియర్ నేతగా ఉన్న భీమతాటి సుధీర్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. నెల్లూరులోని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసంలో గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత టి.ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొట్టు విజయ్, షేక్ ఖాజా మొహిద్దీన్, చింతగుంట నాని తదితరులు పాల్గొన్నారు.

సాయినాథునికి విశేష పూజలు



ప్రత్యేకాలంకరణలో బాబా

పొదలకూరు : పట్టణంలోని శిరిడీ సాయిబాబా మందిరంలో అర్చకులు గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, అష్టోత్తర, సహస్రనామ పూజలు, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాశ్వత ఉభయకర్తల గోత్ర నామాలతో పూజలు, సాయంత్రం భజనలు, రాత్రి పల్లకిసేవ చేపట్టారు. శేజ్ హారతితో పూజా కార్యక్రమాలు ముగిశాయి.

ఎన్నికల నియమావళి పాటించాలి



రేషన్ డీలర్లతో సమావేశమైన తహసీల్దార్

మనుబోలు : ప్రతిఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలని, రేషన్ డీలర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ చిరంజీవి తెలిపారు. ఆయన తన కార్యాలయంలో రేషన్ డీలర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రాజకీయ నాయకుల ప్రచారంలో పాల్గొనరాదన్నారు. తమ విధులను పారదర్శకంగా నిర్వర్తించాలని సూచించారు. లబ్ధిదారులందరికీ రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట డీటీలు శ్రీకాంత్‌రెడ్డి, శివప్రసాద్ ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



శ్రీనివాసులురెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న

కోవూరు: మండలంలోని లేగుంటపాడు గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు పి.శ్రీనివాసులురెడ్డి సతీమణి శ్రీలత ఇటీవల మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి గురువారం పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, సర్పంచ్ ప్రమీలమ్మ ఉన్నారు.

24న 'పోలూరి' శతజయంతి ఉత్సవాలు

నెల్లూరు(బృందావనం): ఆంధ్ర వాల్మీకి, బ్రహ్మ విద్యాచార్య పోలూరి హనుమజ్జానకీ రామశర్మ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 24న 5వ సమావేశం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వేదం రాధాకృష్ణమూర్తి గురువారం తెలిపారు. పురమందిర ప్రాంగణంలోని వర్ధమాన సమాజం హాల్‌లో మెట్టు రామచంద్రప్రసాద్ అధ్యక్షతన సాయంత్రం 6గంటలకు జరిగే సమావేశంలో పోలూరి రచించిన నలచరిత్రపై ఉపన్యాసం ఉంటుందన్నారు. సాహితీవేత్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న రజత్‌కుమార్‌రెడ్డి



పొదలకూరు కేఆర్‌ఆర్ నగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న పార్టీ నేతలు



పొదలకూరు : దేగపూడి ఎస్టీకాలనీలో..

• వైఎస్సార్‌సీపీ నేతల ఇంటింటి ప్రచారం

పొదలకూరు : గత ప్రభుత్వంలో, ప్రస్తుత ప్రభుత్వంలో జరిగిన మంచిని చూసి ప్రజలు ఆదరించాలని వైఎస్సార్‌సీపీ నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు వారు గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. స్థానిక కాకాణి నగర్‌లో ఒకటో వార్డు సభ్యుడు, మైనారిటీ నేత అంజాద్ గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. అభివృద్ధి, సంక్షేమం ఎవరి హయాంలో జరిగిందో ఆలోచించుకుని ఓటు వేయాల్సిందిగా కోరారు. మంత్రి కాకాణి చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను తెలియజేసే కరపత్రాన్ని అందజేశారు.

దేగపూడిలో..

మండలంలోని దేగపూడి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామ గిరిజన కాలనీకి వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ నోటి రామలింగారెడ్డి, సర్పంచ్ మండి ఓబుల్‌రెడ్డి, ఎంపీటీసీ పులి వెంకటేశ్వర్లురెడ్డి, పార్టీ నేతలు వి.వెంకటేశ్వర్లురెడ్డి, పులి కృష్ణారెడ్డి, టి.శ్రీనివాసులు, జి.పెంచలయ్య పాల్గొన్నారు.

వవ్వేరులో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: నగర పంచాయతీ పరిధిలోని 19వ వార్డు వవ్వేరులో వైఎస్సార్‌సీపీ కోవూరు యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచిపెట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం రజత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్ లలితమ్మ, పార్టీ నేత శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా బ్రహ్మరథం



యర్రబల్లిలో మంత్రి కాకాణికి హారతులు పడుతున్న మహిళలు

• మంత్రి కాకాణిపై ఎనలేని అభిమానం

పొదలకూరు : ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండోరోజు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండలంలోని సూరాయపాళెం, యర్రబల్లి, విరువూరు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని మంత్రి కాకాణికి హారతులు పట్టి తమ ఓట్లు వైఎస్సార్‌సీపీకే వేస్తామని వెల్లడించారు. అడుగడుగునా బ్రహ్మరథం పట్టి తమ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు పొందుతున్నామని, తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చూడాలని తాము భావిస్తున్నట్లు మంత్రికి వెల్లడించారు. విరువూరు గ్రామంలో పొద్దుపోయినా మహిళలు మంత్రి రాక కోసం ఎదురు చూసి గజమాలలతో స్వాగతం పలికారు. హారతులు, కోలాటాలతో ఎదురొచ్చి ఆహ్వానించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దుద్దుగుంట వెంకటరమణారెడ్డి, పులి సుబ్బారెడ్డి, కొల్లి రాజగోపాల్‌రెడ్డి, ఉడతా రమేష్, టి.పెంచలనాయుడు, దశకంఠాద్రిశర్మ, అంజయ్య, ప్రసాద్, జి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

హైవేపై నిఘా పటిష్టం



హైవేపై ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్ట్



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

• చెక్‌పోస్ట్ ఏర్పాటు

మనుబోలు : త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాలతో మండల పరిధిలోని జాతీయ రహదారిపై నిఘాను పటిష్టం చేసినట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని జాతీయ రహదారిపై బద్దెవోలు క్రాస్‌రోడ్డు సమీపంలో గురువారం పోలీస్ చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైవేపై వెళ్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. రూ.50 వేలు పైబడి నగదు ఉంటే సంబంధిత బిల్లులు చూపాల్సి ఉంటుందన్నారు. పరిమితికి మించి అక్రమంగా మద్యం, నగదు తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విడతల వారీగా మూడు షిఫ్టుల్లో పోలీసులు విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. ఎటువంటి అక్రమాలకు చోటు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నేడు విడవలూరుకు ఎమ్మెల్యే ప్రసన్న రాక

విడవలూరు : మండల కేంద్రమైన విడవలూరులో శుక్రవారం జరుగనున్న వైఎస్సార్‌సీపీ మండల నాయకుల సమావేశానికి కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విచ్చేస్తారని స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు పూండ్ల అచ్యుత్‌రెడ్డి, కాటంరెడ్డి నవీన్‌రెడ్డి గురువారం తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

వెంకటాచలం : మండలంలోని కంటేపల్లి, అనికేపల్లి, తిక్కవరప్పాడు తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ పూర్ణచంద్రరావు గురువారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, గాలి, వెలుతురు, తాగునీటి వసతి తదితర సదుపాయాల గురించి వీఆర్వోలు, బీఎల్వోలతో చర్చించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. ఇప్పటి నుంచే పోలింగ్ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

కాకుటూరులో ఎన్ఎస్ఎస్ క్యాంప్

వెంకటాచలం: మండలంలోని కాకుటూరు గ్రామంలో వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై గురువారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో వీధులకు ఇరువైపులా చెట్లు నాటి, వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం గురించి గ్రామస్తులకు తెలియజేశారు. వీధులతో పాటు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్‌శంకర్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విద్యా ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

క్షయపై అవగాహన ర్యాలీ

కొడవలూరు : స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కొడవలూరు దర్గా సంఘం ప్రాంతంలో క్షయపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఎం.రామకృష్ణ మాట్లాడుతూ క్షయ అనుమానిత లక్షణాలుంటే వెంటనే పీహెచ్‌సీలో సంప్రదించాలన్నారు. క్షయను ప్రాథమిక దశలో గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఏ షఫీఉద్దీన్, ఏఎన్ఎంలు శేషాబాయి, సుభాషిణి, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో వైద్యాధికారి, సిబ్బంది, విద్యార్థులు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

• సర్వేపల్లి ఆర్వో చిన ఓబులేసు

వెంకటాచలం : ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపడుతున్నామని సర్వేపల్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో) చిన ఓబులేసు పేర్కొన్నారు. వెంకటాచలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 284 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో 55 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించామన్నారు. ఇప్పటివరకు 2,30,615 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. 85 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి హోమ్ ఓటింగ్ అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందని చెప్పారు. 2019 ఎన్నికల సమయంలో ఉన్న నిబంధనలే దాదాపు కొనసాగుతాయన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, విద్యుత్, తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఎన్నికల నిబంధనలు ఎవరు అతిక్రమించినా, ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది విధుల్లో అలసత్వం చూపకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించామని తెలిపారు.



మాట్లాడుతున్న సర్వేపల్లి నియోజకవర్గ ఆర్వో చిన ఓబులేసు

గ్రామ సమస్యను రాజకీయం చేయొద్దు

తోటపల్లిగూడూరు : గ్రామంలో తలెత్తిన చిన్నపాటి స్థల వివాదాన్ని రాజకీయం చేయొద్దని మండల కో-ఆప్షన్ సభ్యుడు సుభాన్ తెలిపారు. మండలంలోని వరిగొండ పంచాయతీ తట్టుగొల్లపాళెంలో ఆయన గురువారం మాట్లాడారు. గ్రామ పరిధిలోని మాదరాజుగూడూరు సెంటర్‌లో కొంత పోరంబోకు ప్రభుత్వ భూమి ఉందని, దీనిని గతంలో నెల్లూరు రూరల్ మండలానికి చెందిన కొందరు ఆక్రమించుకుంటే గ్రామానికి చెందిన పేద ముస్లింలు అడ్డుకుని ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారన్నారు. దీనిని కొందరికి లీజుకిచ్చి వచ్చే అద్దెతో మసీదు అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామన్నారు. ఇది రాజకీయాలకు అతీతంగా చేస్తున్నామని, అయితే కొందరు ఫోర్జరీ రికార్డులు సృష్టించి ఆ స్థలం తమదంటూ లేనిపోని గొడవలకు దిగుతున్నారన్నారు. దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముస్లిం పెద్దలు గఫర్, కరీముల్లా, ఇబ్రహీం, జాఫర్‌షా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముస్లిం మత పెద్దలు

వైఎస్సార్‌సీపీలో 30 కుటుంబాల చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి కాకాణి

వెంకటాచలం : మండలంలోని గుడ్లూరువారిపాళెం గ్రామంలో 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీలో చేరాయి. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరు నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రి కలిసి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కాకాణి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గుడ్లూరువారిపాళెం గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు, పారదర్శకంగా అమలైన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జగనన్నకు మద్దతు తెలుపుతున్నట్లు వివరించారు. అందుకే తాము వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఇటీవల గుడ్లూరువారిపాళెంలో 150 కుటుంబాలు టీడీపీని వీడి మంత్రి కాకాణి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా మరో 30 కుటుంబాలు టీడీపీని వీడడంతో గ్రామంలో ఆ పార్టీ పూర్తిస్థాయిలో తుడిచిపెట్టుకుపోయిందని స్థానికులు అంటున్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

విడవలూరు : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఐసీడీఎస్ సెక్టార్ ఇన్‌చార్జి సూపర్‌వైజర్ బి.రమణి అన్నారు. మండలంలోని రామతీర్థం పంచాయతీలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని గురువారం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు కామాక్షమ్మ, కె.భారతి, వి.తిరుపతమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



విడవలూరు : గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

చిరుధాన్యాలతో ఎంతో మేలు

కోవూరు : చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో లభించే ఆకుకూరలు, పండ్లు, గుడ్లను ఎక్కువగా తీసుకోవాలన్నారు. అనంతరం తక్కువ ఖర్చుతో తయారయ్యే పౌష్టికాహారాన్ని డిస్‌ప్లే ద్వారా చూపించారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు హెప్సీబా, అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్మల, విజయ్, మంజుల, మల్లీశ్వరి ఉన్నారు.

శ్రేష్టమైన ఆహారంతో వ్యాధులు దూరం

కొడవలూరు: శ్రేష్టమైన పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం ద్వారా అనేక రకాల వ్యాధులను దూరం చేయవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.నిర్మల సూచించారు. మండలంలోని రామన్నపాళెం-4 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారంతో పాటు మార్కెట్‌లో తక్కువ ధరకు లభ్యమయ్యే పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను అధిగమించవచ్చని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పావని, రోజా పాల్గొన్నారు.



కొడవలూరు: రామన్నపాళెంలో పోషకాహారంపై అవగాహన



కోవూరు : మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలమ్మ

కసుమూరు శివాలయంలో ప్రత్యేక పూజలు

వెంకటాచలం : మండలంలోని కసుమూరు గ్రామంలో ఉన్న శివాలయంలో స్వర్ణభారత్ ట్రస్టీ దీపా వెంకట్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని కోరడంతో, తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సుబ్బానాయుడు, కె.నాగరాజారెడ్డి, ప్రసాద్‌నాయుడు, ఆరుముళ్ల మురళీ పాల్గొన్నారు.

ఓటు వేయడం బాధ్యతగా తీసుకోవాలి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : ఓటు వేయడాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోవూరు నియోజకవర్గ నోడల్ అధికారి పి.వెంకటరత్నం అన్నారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ఓటుహక్కు వినియోగంపై గురువారం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి ఓటుహక్కు ప్రాణం అని తెలిపారు. ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం ఓటు ఆవశ్యకతను తెలియజేసే కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ రమణబాబు, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ